ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

ఎన్నికలు – గ్రాడ్యుయేట్లు, ఉపాధ్యాయుల నియోజకవర్గాల నుండి మరియు శాసన సభ్యుల (ఎంఎల్ఏలు) ద్వారా ఆంధ్రప్రదేశ్ శాసన మండలికి ద్వైవార్షిక ఎన్నికలు - ఎన్నికైన సభ్యుల పేర్లకు సంబంధించి ప్రజా ప్రాతినిధ్య చట్టం, 1951 (1951లో 43వది)లోని 74వ విభాగం క్రింద ప్రకటన – జారీ చేయడమయింది.

సాధారణ పరిపాలన (ఎన్నికలు.డి) శాఖ

జి.ఓ.ఎంఎస్.నెం.43 **తేదీ :30-03-2025**

ఈ క్రింది వాటిని చదవండి :

1. **జి.ఓ.ఎంఎస్.నెం22, జి.ఏ (ఎన్నికలు.డి) శాఖ, తేదీ:03-02-2025.**
2. **ఇసిఐ ప్రకటన నెం.322/ఏపి-ఎల్సి-జి&టి/2025, తేదీ:03-02-2025.**
3. **జి.ఓ.ఎంఎస్.నెం.35, జి.ఏ (ఎన్నికలు.డి) శాఖ, తేదీ:03-03-2025.**
4. **ఇసిఐ ప్రకటన నెం.322/ఏపి-ఎల్సి/2025 (ఎంఎల్ఏలు) (1), తేదీ:03-03-2025.**

****

ఉత్తర్వు :

30-03-2025 తేదీన ఆంధ్రప్రదేశ్ గెజిట్ అసాధారణ సంచికలో క్రింది ప్రకటనను ముద్రించడమవుతుంది.

ప్రకటన

1951, ప్రజా ప్రాతినిధ్య చట్టం (1951లో 43వది) లోని 16వ విభాగం క్రింద 03-02-2025న ఆంధ్రప్రదేశ్ గవర్నరు జారీ చేసిన ప్రకటనను అనుసరించి మరియు 02 గ్రాడ్యుయేట్లు మరియు 01 అధ్యాపకుల మండలి నియోజక వర్గాలకు ఎన్నికల కోసం షెడ్యూల్‌ను నిర్ణయిస్తూ ప్రజా ప్రాతినిధ్య చట్టం, 1951, (1951లో 43 వది)లోని 3వ విభాగం మరియు 56వ విభాగం క్రింద భారత ఎన్నికల కమీషన్‌చే జారీచేయబడిన ప్రకటన పర్యవసానంగా వారి పదవీ కాలం ముగియడంతో 29-03-2025న పదవీ విరమణ చేస్తున్నట్టి 02 గ్రాడ్యుయేట్లు మరియు 01 అధ్యాపకుల నియోజక వర్గాలు (తూర్పు-పశ్చిమ గోదావరి గ్రాడ్యుయేట్ల నియోజక వర్గం, కృష్ణా, గుంటూరు గ్రాడ్యుయేట్ల నియోజక వర్గం మరియు శ్రీకాకుళం - విజయనగరం - విశాఖపట్నం అధ్యాపకుల నియోజకవర్గం) నుండి ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యుల సీట్లను భర్తీ చేసే నిమిత్తం 27-02-2025 తేదీన ఎన్నికలను నిర్వహించడం జరిగింది.

2. '02 గ్రాడ్యుయేట్లు మరియు 01 అధ్యాపకుల' నియోజక వర్గాలకు సంబంధించి 27-02-2025న ఎన్నికను నిర్వహించడం జరిగింది మరియు 03-03-2025 తేదీన ఓట్ల లెక్కింపును నిర్వహించడం జరిగింది. సదరు గ్రాడ్యుయేట్లు మరియు అధ్యాపకుల నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు ఓట్ల లెక్కింపు తరువాత ఫలితాలను ప్రకటించారు.

3. వారి పదవీకాలం ముగియడంతో, 29-03-2025న పదవీ విరమణ చేస్తున్న శాసనసభ సభ్యులచే ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో ఐదు (5) సీట్లకు ఎన్నికల కోసం శాసన సభ సభ్యులచే ఎన్నికల షెడ్యూల్‌ను నిర్ణయిస్తూ, 1951, ప్రజా ప్రాతినిధ్యం చట్టంలోని 39వ విభాగం మరియు 56వ విభాగంలోని ఉప-విభాగం (1) క్రింద భారత ఎన్నికల కమీషన్‌చే జారీచేయబడిన ప్రకటన పర్యవసానంగా 03-03-2025 తేదీన ఆంధ్రప్రదేశ్ గవర్నరు ప్రకటనను జారీచేసారు.

4. ఆంధ్రప్రదేశ్ శాసన మండలికి, శాసన సభ సభ్యులు నిర్వహించిన ఎన్నికల పోటీ లేకుండా జరిగింది మరియు ఐదు (5) మంది సభ్యులు 13-03-2025న ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి ప్రకటించారు.

5. 1951 (1951లో 43వది) ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని 74వ విభాగాన్ని అనుసరించి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, సదరు కౌన్సిల్ నియోజక వర్గాలకు మరియు శాసన సభ సభ్యుల ద్వారా ఎన్నికైన సభ్యుల పేర్లను వారి పార్టీ అనుబంధంతో పాటు క్రింద తెలియచేస్తోంది.

గ్రాడ్యుయేట్ల నియోజక వర్గాలు

మండలి నియోజకవర్గం పేరు		ఎన్నికైన అభ్యర్థి పేరు	పార్టీ అనుబంధం
(1)		(2)	(3)
1.	తూర్పు - పశ్చిమ గోదావరి గ్రాడ్యుయేట్లు	పేరా బత్తుల రాజశేఖరం	తెలుగుదేశం
2.	కృష్ణా-గుంటూరు గ్రాడ్యుయేట్లు	ఆలపాటి రాజేంద్ర ప్రసాద్	తెలుగుదేశం

అధ్యాపకుల నియోజక వర్గం

మండలి నియోజకవర్గం పేరు		ఎన్నికైన అభ్యర్థి పేరు	పార్టీ అనుబంధం
(1)		(2) సర్వశ్రీ	(3)
1.	శ్రీకాకుళం-విజయనగరం-విశాఖపట్నం అధ్యాపకులు	గాదె శ్రీనివాసులు నాయుడు	స్వతంత్ర అభ్యర్థి

ఎంఎల్ఏలచే ఎన్నుకోబడిన వారు

వరుస సంఖ్య	ఎన్నికైన అభ్యర్థి పేరు	పార్టీ అనుబంధం
(1)	(2) సర్వశ్రీ	(3)
1.	కావలి గ్రీష్మా ప్రసాద్	తెలుగుదేశం
2.	బి. తుమ్మల నాయుడు	తెలుగుదేశం
3.	నాగేంద్ర రావు కొణిదెల	జనసేన పార్టీ
4.	రవిచంద్ర బీడ	తెలుగుదేశం
5.	సోము వీర్రాజు	భారతీయ జనతా పార్టీ

(ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారి ఉత్తర్వు మేరకు మరియు వారి పేరిట)

వివేక్ యాదవ్
ప్రధాన ఎన్నికల అధికారి &
పదవీరీత్యా ప్రభుత్వ కార్యదర్శి

క్రింది వారికి:

ముద్రణ, స్టేషనరీ & స్టోర్ల కొనుగోళ్ళు శాఖ కమీషనర్, ఆంధ్రప్రదేశ్, విజయవాడ.
(30-03-2025 తేదీగల అసాధారణ సంచిక, భాగం-Vలో ప్రచురించాలని మరియు 50 ప్రతులను సరఫరా చేయాలని కోరుతూ)

క్రింది వారికి ప్రతులు :

రిటర్నింగ్ అధికారి & రాష్ట్ర శాసన సభ ఉప-కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్, వెలగపూడి, గుంటూరు.
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కలెక్టర్లందరూ & జిల్లా ఎన్నిక అధికారులు.
భారత ప్రభుత్వ కార్యదర్శి, న్యాయ మంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీ.
కార్యదర్శి, భారత ఎన్నికల కమీషన్, న్యూఢిల్లీ, సమాచార నిమిత్తం.
గవర్నరు గారి కార్యదర్శి, రాజ్‌భవన్, ఆంధ్రప్రదేశ్, విజయవాడ.
పోలీసు డైరెక్టర్ జనరలు, ఆంధ్రప్రదేశ్.
ముఖ్యమంత్రిగారి అంతరంగిక కార్యదర్శి & ఇతర మంత్రులు.
సమాచార మరియు పౌర సంబంధాల శాఖ కమీషనరు, ఆంధ్రప్రదేశ్.
సచివాలయంలోని అన్ని శాఖలు,
అన్ని ఇతర ఎన్నికల విభాగాలు.

// ఉత్తర్వు మేరకు పంపడమయింది //

సం/-
విభాగాధికారి